
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
5
ఆదివారం 14 ఏప్రిల్ 2024



కాయ్ రాజా.. కాయ్

- చేర్యాలలో పేకాట జోరు
- టాస్క్‌ఫోర్స్ పోలీసులకే చిక్కుతున్న వైనం

7 లో

మరో రెండు రోజులే..!

- 15న ముగియనున్న ఓటరు నమోదు ప్రక్రియ
- జిల్లాలో పెరగనున్న ఓటర్లు



సిద్దిపేట అగ్రికల్చర్, ఏప్రిల్ 13: ఓటరుగా నమోదు చేసుకునేందుకు మరో రెండు రోజులే గడువు ఉన్నది. ఈ నెల 15న ఓటరు నమోదు పక్రియ ముగియనున్నది. అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఓటు నమోదు చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న ఓటరు నమోదు ద్వారా ఇప్పటికే జిల్లా ఎన్నికల యంత్రాంగానికి 5 వేలకు పైగా ఫాం-6 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తున్నది. తుదిగడువు వరకు ఆన్‌లైన్‌లో గానీ, ఆఫ్‌లైన్‌లో గానీ దరఖాస్తులను స్వీకరించి, అనంతరం వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు.

విద్యా సంస్థల్లో అవగాహన


ఈనెల 17న తుది జాబితాను ప్రకటించనున్నారు. ఇప్పటికే ఫిబ్రవరి 8న లోక్‌సభ ఎన్నికల ఓటర్ల తుది జాబితా విడుదల కాగా, జిల్లా వ్యాప్తంగా 9,61,361 మంది ఓటర్లు ఉన్నారు. తాజాగా ఇచ్చిన అవకాశంతో మరో పది వేల మంది వరకు ఓటర్లు పెరుగుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఓటరు నమోదుకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో స్వీప్ ద్వారా పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో, విద్యార్థుల్లో భారీ ఎత్తున స్పందన వచ్చిందని చెబుతున్నారు.

విధిగా ఓటు హక్కు పొందాలి

2006 మార్చి 31లోగా జన్మించిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కు పొందాలని, ఫాం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరి చెప్పారు. వయసు ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు సైజు ఫోటో జత చేసి సమీపంలోని పోలింగ్ స్టేషన్ బూత్ స్థాయి అధికారికి అందించాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి, ఇక్కడే స్థిరపడ్డ వారు కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలి.

టార్గెట్ పటాన్‌చెరు

- అభ్యర్థుల మూలాలు ఇక్కడే..
- ఎంపీ ఎన్నికల్లో కీలకంగా పారిశ్రామిక ఓటర్లు
- నాలుగు లక్షల ఓటర్లతో అతిపెద్ద నియోజకవర్గం
- ఓటర్లు మొగ్గు ఎటువైపో ఆసక్తికరం
- పావులు కదుపుతున్న ప్రధాన పార్టీలు
- గంపగుత్త ఓట్ల కోసం కసరత్తు



పటాన్‌చెరు, ఏప్రిల్ 13 : మెదక్ పార్లమెంట్ పరిధిలో గెలుపు కోసం ప్రధాన పార్టీలకు పటాన్‌చెరు అసెంబ్లీ సెగ్మెంట్ టార్గెట్‌గా మారింది. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పటాన్‌చెరు, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. నియోజకవర్గాల్లోనే అత్యధికంగా పటాన్‌చెరులోనే నాలుగు లక్షలపైచిలుకు ఓటర్లు ఉన్నారు పటాన్‌చెరు ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపితే వారినే విజయం వరించడం గ్యారంటీగా కనిపిస్తోంది. దీంతో ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మూడు పార్టీలు పావులు కదుపుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులే రంగంలోకి దిగి నేరుగా ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం చేయడం సాధ్యం కాదు. ఓటర్ల సాంద్రత ఎక్కువగా ఉండే కాలనీలు, అపార్ట్‌మెంట్‌ల పరిధిలో తక్కువ సమయంలో ఎక్కువ ఓటర్లను కలుసుకునే అవకాశం ఉన్నందున నాయకులు ఈ ప్రాంతంలోనే విస్తృత ప్రచారం చేయడంపై దృష్టి పెట్టారు. గంపగుత్తగా ఓట్ల కోసం కసరత్తు చేస్తున్నారు.

ముగ్గురు అభ్యర్థులకు అనుబంధం..

పార్లమెంట్ బరిలో బీజేపీ అభ్యర్థిగా దుబ్బాక మాజీ ఎమ్మెల్యే ఎం.రఘునందన్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ, మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా చిట్కుల్ మాజీ సర్పంచ్ నీలం మధు నిలిచారు. ఈ ముగ్గురికి పటాన్‌చెరు ప్రాంత నేపథ్యం ఉండటం వల్ల ఇక్కడ ఓటర్లు ఎటు వైపు మొగ్గ చూపుతారన్నది ఆసక్తిగా మారింది. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు రాజకీయ ప్రస్థానం పటాన్‌చెరు నుంచే ప్రారంభమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన పటాన్‌చెరు నుంచే రాజకీయాలు కొనసాగించారు. న్యాయవాదిగా, పాత్రికేయుడిగా ఆయనకు స్థానికంగా పరిచయాలు ఉన్నాయి. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు స్వగ్రామం చిట్కుల్ ఇక్కడే ఉండటం, సర్పంచ్‌గా పనిచేయడమే కాకుండా గత అసెంబ్లీ ఎన్నిల్లో బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసి 40 వేలకు పైచిలుకు ఓట్లు సాధించారు. మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామారెడ్డి సైతం గతంలో సంగారెడ్డి జాయింట్ కలెక్టర్‌గా పనిచేయడంతో పాటు ప్రస్తుతం ఆయన నియోజకవర్గ పరిధిలోని తెల్లాపూర్‌లోనే స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.

గణనీయంగా పెరుగుతున్న ఓటర్లు

పటాన్‌చెరు నియోజకవర్గంలో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకున్న వారు గణనీయమైన సంఖ్యలోనే ఉన్నారు. దశాబ్దకాలంలో పటాన్‌చెరు, తెల్లాపూర్, అమీన్‌పూర్, ఇస్నాపూర్, రుద్రారం, జిన్నారం, గుమ్మడిదల ప్రాంతాలు వేగంగా విస్తరించాయి. కొత్త కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లు రావడంతో కొత్త ఓటర్లు పెరిగారు. ఎప్పుడు ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టినా వేలాది కొత్త ఓటర్లు నమోదు చేసుకుంటున్నారు. తాజాగా జనవరిలో విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 4,10,179 మంది ఓటర్లు నమోదు కాగా తుది ఓటరు జాబితా విడుదల నాటికి సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.

కార్మికులు, ఉద్యోగులే ఎక్కువ

నియోజకవర్గంలో సుమారు రెండు వేల చిన్న, మధ్య, భారీ పరిశ్రమలతో పాటు బీహెచ్ఈఎల్, ఇక్రిశాట్, బీడీఎల్ తదితర భారీ సంస్థలు ఉన్నాయి. అనేక బహుళజాతి పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. నియోజకవర్గంలోని పటాన్‌చెరు, పాషమైలారం, ఐడీఏ బొల్లారం, అశోక్‌నగర్, ఇస్నాపూర్, బొంతపల్లి, ఖాజిపల్లి, గడ్డపోతారం పారిశ్రామికవాడల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఇక సాఫ్ట్‌వేర్ సంస్థలకు కేంద్రబిందువైన మాదాపూర్, గచ్చిబౌలి, ఫైనాన్సియల్ జిల్లాలు పక్కనే ఉండటంతో వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అమీన్‌పూర్, తెల్లాపూర్ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. పరిశ్రమల్లో, సాఫ్ట్‌వేర్ సంస్థల్లో పనిచేసేందుకు దేశం నలుమూలల నుంచి వచ్చి స్థిరపడిన కుటుంబాలు ఉన్నాయి. యూపీ, బీహార్, ఛత్తీస్‌గడ్, ఒడిషా, కర్ణాటకతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి జిల్లా నుంచి వలసలు వచ్చిన విభిన్నమైన ఓటర్లు స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. మినీ ఇండియా స్వరూపం ఉన్న పటాన్‌చెరు ఓటర్లు పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపును మలుపు తిప్పే అవకాశం ఉంది. దీంతో మినీఇండియా ఓటరును ఆకట్టుకునేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు తమదైన ప్రయత్నాలు చేస్తున్నారు.

'అధిక వడ్డీ'పై కొరడా..!

- అనుమతి లేని ఫైనాన్స్‌లపై దాడులు
- ఏకకాలంలో 24 బృందాలుగా తనిఖీలు
- 38 కేసులు.. రూ. కోటిపైనే స్వాధీనం
- డాక్యుమెంట్లు.. బంగారం.. వెండి కూడా..



ఫైనాన్స్ వ్యాపారి నివాసంలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

సిద్దిపేట క్రైం, ఏప్రిల్ 13: సామాన్యుల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీతో వారి నడ్డి విరుస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్‌లపై పోలీసులు కొరడా ఝుళిపించారు. జిల్లాలో అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం.. ఫైనాన్స్ దందా నడిపిస్తున్న వారిపై శనివారం ఏకకాలంలో దాడులు చేశారు. జిల్లా మొత్తంగా 24 బృందాలుగా ఏర్పడి దాడులు చేయడంతో వడ్డీ, అక్రమ ఫైనాన్స్ వ్యాపారులు హడలిపోయారు. కొంతమంది బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా అనుమతులు లేని ఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల సమాచారాన్ని ముందే సేకరించారు. తర్వాత ఏకకాలంలో దాడులకు ఉపక్రమించారు.

సిదిపేట జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు ఫైనాన్స్ సంస్థలను ఏర్పాటు చేసి, సామాన్యుల అవసరాలకు డబ్బు అప్పుగా ఇస్తున్నారు. వారి నుంచి అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు. ఇందుకోసం వారి ఆస్తులు.. ఇతరత్రా తనఖా పెట్టుకుంటున్నా.. అవసరాన్ని బట్టి వడ్డీ రేటు ఉంటుందని కొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువు, వైద్యం వంటి అవసరాలకు తప్పనిసరిగా అప్పులు చేసి.. అధిక వడ్డీ చెల్లిస్తూ ఆర్థికంగా.. మానసికంగా కుంగిపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు శనివారం సాయంతం ఒక్కసారిగా అలాంటి వ్యాపారాలు చేసే వారిపై దాడులు చేసి వారి వద్ద ఉన్న డాక్యుమెంట్లు, డబ్బులు.. పలువురు కుదువ పెట్టిన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో అధిక వడ్డీలు, అనుమతి లేకుండా ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్న 38 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వారి నుంచి రూ. 1,21,27,120 నగదు, 490 డాక్యుమెంట్లు, 70 తులాల బంగారం, 13 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

కార్యాలయాలకు తాళం..

జిల్లాలో అక్రమ వడ్డీ వసూలు చేస్తున్న ఫైనాన్స్ సంస్థలపై నేడు రేపు పోలీసులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం పోలీసులు దాడులు చేస్తున్న విషయం తెలుసుకున్న కొంత



ఓ ఫైనాన్స్ వ్యాపారి ఇంటిలో దాడి చేసిన పోలీసులు

మంది వడ్డీ వ్యాపారులు తమ సంస్థల కార్యాలయాలకు తాళాలు వేసి పారిపోయినట్లు సమాచారం. అలాంటి వారి కోసం మరో రెండు రోజుల పాటు వరుసగా దాడులు చేయాలని పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, పోలీసులు జిల్లాలో ఏకకాలంలో అధిక వడ్డీ, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేసే సంస్థలు, వ్యక్తులపై దాడులు చేయడంతో సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అధిక వడ్డీ వసూలు చేస్తే చర్యలు

అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ డాక్టర్ బి. అనురాధ హెచ్చరించారు. ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని వడ్డీలకు డబ్బులు ఇచ్చి.. అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ అనుమతితో ఫైనాన్స్ కంపెనీలు నిర్వహించే వారినే నమ్మాలని, అనుమతి లేకుండా వ్యాపారం చేసే వారి సమాచారాన్ని సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100కు లేదా, స్థానిక పోలీసు వారికి, లేదా డయల్100కు ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

- సీపీ డాక్టర్ బి.అనురాధ

మల్లన్న ఆలయ ఉద్యోగుల్లో 'బదిలీ' భయం


- మొన్న ఏఈవో, నిన్న సూపరింటెండెంట్
- ఆలయ ప్రక్షాళనపై దృష్టి
- మరికొందరికి స్థాన చలనం ఉంటుందని ప్రచారం



చేర్యాల, ఏప్రిల్ 13: కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ ఉద్యోగులలో బదిలీ గుబులు పట్టుకుంది. ఏళ్ల తరబడి పాతుకుపోయిన వారిపై వరుస చర్యలకు ఉపక్రమించడం, కొద్దిరోజుల క్రితం ఏఈవో వైరాగ్యం అంజయ్యను, రెండు రోజుల క్రితం సూపరింటెండెంట్ నీల శేఖర్‌ను కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి బదిలీ చేయడంతో బదిలీల ప్రక్రియ ఇంతవరకే ఆగుతుందా? లేక మరెవరికైనా స్థానచలనం కలుగుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది. నచ్చిన వారికి అందలమెక్కించి నిబంధనలకు విరుద్ధమైనా బాధ్యతలు అప్పగించడం, తాము చెప్పిన మాట వినని వారిని చిన్నచూపు చూడటం ఆలయంలో పరిపాటిగా మారిందనే అపవాదు ఉంది. దీంతో ఆలయ పాలన గాడి తప్పింది. భక్తులకు సదుపాయాల కల్పనను పట్టించుకోకపోవడంతో ఆలయం రాజకీయాలకు వేదికగా మారాయి. ఈ నేపథ్యంలో జనగామ డీసీసీ అధ్యక్షుడు, చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రత్యేకదృష్టి సారించి ఆలయంలో ద్వితీయ శ్రేణి అధికారులు, ఉద్యోగులు ఎంతమంది ఉన్నారు. ఎవరెవరు ఎంతకాలంగా పనిచేస్తున్నారు. ఎవరెలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.. ఎవరు ఏ పార్టీకి, ఏ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు అన్న కోణాలలో ఆరా తీసి అందరి వివరాలు తీసుకున్నారు. డిప్యూటీ కమిషనర్ హోదాస్థాయి ఆలయమైనప్పటికీ రెగ్యులర్ ఈవో లేకపోవడం, ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తుండటంతో ముందస్తుగా గత జనవరిలో జరిగిన కల్యాణానంతరం ఈవోను స్థానచలనం కల్పించాలని భావించారు. కానీ, ఆలయ చరిత్రలో గతంలో ఎవరూ మూడేళ్లపాటు కొనసాగకపోవడం, ప్రస్తుత ఈవో బాలాజీశర్మ ఆలయ పాలన వ్యవహారశైలి పట్ల సానుకూలంగా స్పందించడంతో ఆయనను కొనసాగిస్తున్నారు. అనంతరం నెలకొన్న పరిణామాలతో ఏఈవో వైరాగ్యం అంజయ్యను కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి బదిలీ చేయడం, దానిని సవాల్ చేస్తూ ఆయన కోర్టును ఆశ్రయించినా చివరకు ఉత్తర్వులు వెలువడిన రోజే రిలీవ్ చేశారు. కొద్దిరోజులకే సూపరింటెండెంట్ నీల శేఖర్‌ను కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి బదిలీ చేశారు. కానీ, జాతర జరుగుతుండటంతో ఇటీవల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి.. పంపించారు. అయితే, ఆలయంలో పదిహేనేళ్ల పైగా పాతుకుపోయిన వారూ ఉద్యోగాలు చేస్తుండటంతో వారిని స్థాన చలనం చేస్తారన్న ప్రచారం జరుగుతోంది.

ఇద్దరు ఏఈవోలుంటారా... వెళతారా...!?

మల్లన్న ఆలయంలో చాన్నాళ్లుగా ఇరువురు ఏఈవోలు విధులు నిర్వహిస్తున్నారు. గతంలో బాసరలో ఏఈవోగా పని చేసిన గంగా శ్రీనివాస్ అక్కడ చేసిన అవినీతి ఆరోపణలపై కొన్నాళ్లక్రితం సస్పెన్షన్‌కు గురయ్యారు. తర్వాత ఆయన విధుల్లో చేరినా.. తనను బాసరకు బదిలీచేయాలని దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు విన్నవించుకున్నారు. ఇక్కడి అధికారులు కూడా అందుకు సమ్మతించడంతో ఆయనను పంపించడమే తరువాయి అన్నట్లుగా పరిస్థితి ఉంది. కానీ, ఆలయ ఏఈవోను కొండగట్టుకు, అక్కడి ఏఈవో బుద్ధి శ్రీనివాస్‌ను కొమురవెల్లికి బదిలీ చేయడం.. జనవరి నుంచి జాతర పనులు ఉండటంతో ఆయన వెళ్లడానికి బ్రేక్ పడింది. ఇదే క్రమంలో ఇటీవల కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ వేలంపాట డబ్బుల జమ అవకతవకలపై ఈవో వెంకటేశ్‌ను సస్పెన్షన్ చేయడంతో పాటు ఏఈవో బుద్ధి శ్రీనివాస్‌ను వివరణ కోరుతూ మెమో జారీ చేశారు. ఈ విషయమై ఆయన సంజాయిషీ ఇచ్చినప్పటికీ విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో వారు ఇక్కడే కొనసాగుతారా? లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.



డిజిటల్ హెల్త్‌కార్డు నమూనా

ఇక డిజిటల్ హెల్త్‌కార్డులు

18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ ఆరోగ్య కార్డులు

- జూలై నుంచి పంపిణీకి శ్రీకారం
- కసరత్తు చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ

సంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 13 : డిజిటల్ హెల్త్‌కార్డులకు సర్కారు శ్రీకారం చుట్టింది. ప్రజల ఆరోగ్య స్థితిగతులపై సమగ్ర సమాచారం అందుబాటులోకి తేవడంతో పాటు ఈ-రికార్డుల ద్వారా మెరుగైన, అత్యవసర వైద్య సేవలందించేందుకు డిజిటల్ హెల్త్‌కార్డులతో వీలవుతుందని సర్కారు భావిస్తోంది. ఇందులో భాగంగా 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్‌కార్డులను అందజేయడంతో పాటు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వైద్య ఆరోగ్య శాఖ, ఐటీ విభాగం సమన్వయంతో డిజిటల్ హెల్త్‌కార్డుల రూపకల్పనపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. ఆధార్ కార్డు సంఖ్య తరహాలో ప్రతి పౌరుడికి స్మార్ట్‌కార్డును జారీ చేయనున్నారు. జూలై నుంచి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు పంపిణీ చేయాలని సర్కారు భావిస్తున్నదని వైద్య ఆరోగ్య శాఖ అధికార వర్గాలు తెలిపాయి.

సమగ్ర ఆరోగ్య సమాచారం

డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు ద్వారా సంబంధిత వ్యక్తి ఆరోగ్యం, అనారోగ్య పరిస్థితులు, గతంలో అందించిన వైద్యం, చికిత్స, ఉపయోగిస్తున్న మందులు, సమస్య, డాక్టర్ల అభిప్రాయం, విశ్లేషణ వంటి తదితర సమగ్ర సమాచారం డిజిటల్ కార్డులో అందుబాటులో ఉండనుంది. రాష్ట్రంలో ఎక్కడ చికిత్సకు వెళ్లినా ఈ వివరాలన్నీ ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యులకు వెంటనే తెలియడంతో మెరుగైన చికిత్స, వైద్య సేవలకు అవకాశం ఉంటుంది. దీర్ఘకాలిక బాధితులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించడం, కేన్సర్ వంటి రోగాలను ప్రాథమిక ద శలోనే గుర్తించి తగిన చికిత్స అందించే అవకాశం ఉంటుంది. ఈ కార్డును ఆరోగ్యశ్రీ, ఆధార్‌తో అనుసంధానం చేయనున్నారు.

గతంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైనా..

డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డుల రూపకల్పనలో భాగంగా రెండేళ్ల కిందట రాష్ట్రంలోని ములుగు, సిరిసిల్ల జిల్లాలను పైలెట్ ప్రాజెక్టుగా అప్పటి సర్కారు ఎంపిక చేసి పథకాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య సమాచార నివేదిక తయారు చేశారు. ఆయా జిల్లాలోని ప్రజలందరికీ హెల్త్‌కార్డులు ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సర్కారు భావించింది. కారణాలేమైనప్పటికీ హెల్త్ ప్రొఫైల్ కార్డులను పంపిణీ చేయకుండానే అర్ధాంతరంగా పథకాన్ని నిలిపివేసింది. గతేడాది సంగారెడ్డి జిల్లాలోని కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. తాజాగా రేవంత్‌రెడ్డి సర్కారు మళ్లీ డిజిటల్ హెల్త్‌కార్డులను జారీ చేస్తామని ప్రకటించింది. ఈసారైనా హెల్త్‌కార్డులను అందజేస్తే మెరుగైన వైద్యసేవలు అందుతాయి.

సమాచార సేకరణ ఇలా..

క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించి వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేస్తారు. ఒక్కొక్కరికి ఒక్కో ఐడీ నంబరు కేటాయిస్తారు. బీపీ, షుగర్‌తో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను గుర్తించి నమోదు చేస్తారు. రక్త, మూత్ర పరీక్షలు, ఎత్తు, బరువు, పొడవు, బ్లడ్ గ్రూప్, సర్జరీల వివరాలతోవ్యక్తిగత రికార్డులను రూపొందిస్తారు. ఏ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సకు వెళ్లినా ఐడీ నంబరుతో ఈ వివరాలు అందుబాటులోకి వస్తాయి. ఏ వైద్యుడిని సంప్రదించినా వారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ కార్డు దోహదపడనుంది.

కాంగ్రెస్‌ది ఫేక్, లీక్‌ల ప్రభుత్వం

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

దౌల్తాబాద్, ఏప్రిల్ 13: కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్, లీక్‌లతో నడుస్తోందని, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. శనివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. పదేళ్లుగా అధికారంలో ఉన్నా బీజేపీ రాష్ట్రానికి చేసేందేమీ లేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని బీజేపీని ప్రశ్నించారు. మాయమాటల బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు గురించి అందరికీ తెలుసన్నారు. ఇక కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో వడ్లకు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. తాను వస్తున్నప్పుడు మిరుదొడ్డిలో మహిళా రైతులతో మాట్లాడానని, వడ్లు ఎవరూ కొనడం లేదని వారు వాపోతున్నారన్నారు. నిరుద్యోగ భృతి విషయంలోనూ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీని పార్లమెంట్ ఎన్నికల్లోనూ సాధించి, దుబ్బాక గడ్డపై సత్తా చాటుతామన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ తాను బీజేపీ అభ్యర్థిలా ఢోకా మాటలు చెప్పేవాడిని కాదని, ప్రజలకు సేవ చేసేందుకే పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు. ట్రస్ట్ ఏర్పాటు చేసి యువతకు కోచింగ్ ఇప్పించి, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్‌రావు. కత్తి కార్తీకాగౌడ్, దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రహీమొద్దీన్, మాజీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్, సోషల్‌మీడియా రాష్ట్ర ఇన్‌చార్జి సతీష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యతోపాటు ఆత్మరక్షణలోనూ ముందుండాలి

● ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లిక

వట్‌పల్లి, ఫిబ్రవరి 13: నేటి సమాజంలో జరుగుతున్న ఘటనలను ఎదుర్కొనేందుకు బాలికలు ఆత్మ రక్షణ విద్య మార్షల్ ఆర్ట్స్‌లోనూ రాణించాలని వట్‌పల్లి మండలం పోతులబొగుడ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లిక అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ అకాడమి గ్రాండ్ మాస్టర్ పోచయ్య ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎం శ్రీ పథకంలో భాగంగా మూడునెలలుగా విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్‌పై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఏదైనా సంఘటనలు ఎదురైతే ఆత్మస్థైర్యంతో ఎదుర్కొనే సత్తా వారికి ఉంటుందని చెప్పారు. అనంతరం విద్యార్థులకు బెల్ట్ పరీక్షలు నిర్వహించగా.. 100 మంది విద్యార్థినులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన 75 మంది విద్యార్థినులకు బెల్టులు, ధ్రువపత్రాలు అందజేసి వారిని అభినందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాదేక, విజయలక్ష్మి, అరుణ, గౌస్, కృష్ణ, అనిల్, రాములు, నగేష్, మురళీ, నవీన్, రాములు, రాజు, సుప్రియ, భానుప్రియ, మాధవి, లావణ్య, స్పందన, శృతి, వర్షిత, వెన్నెల, నాగేశ్వరి, మహేష్‌గౌడ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.


SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS RELEASE

RE RELEASING ON 19TH APRIL



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
8.00,11.30,3.00,6.30,9.30

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA (GANESH) 9296509333

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



PRK FILMS 8919077130/9154578901

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

ఈనెల 19న బ్రహ్మాండమైన విడుదల



SRI VEERABHADRA FILM DISTRIBUTORS


SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00


GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



SHIVA SAI FILMS 9030161717

PERFECT FAMILY ENTERTAINER



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

SUPER HIT నేడే చూడండి



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER RATINGS FOR THE BLOCKBUSTER BOYS



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం
SHATTERING RECORDS


దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15
SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC ఈశ్వర్ 70 ఎంఎం- అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
SVC సంగీత 70 ఎంఎం- ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,3.30,6.05,11.15
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.50,1.50,4.35,7.55,10.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,7.40,10.40
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.10,4.10,8.10,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.00,1.15,10.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 9.45,4.35,7.40,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 10.10,4.35,7.20,10.20
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,7.40,10.40
PVR 10.25,4.25,7.55,10.55
PVR 10.00,4.50,7.50,10.40
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.00,4.25,10.50
ఏ.ఎం.బి మాల్ - కాచిగూడ 10.00,1.00,7.50,10.50
జీవీకే - మదీనగూడ 10.05,10.50,1.50,4.50,7.50,10.20,10.50
నెక్సస్ సత్య - కవాడిగూడ 10.00,1.05,4.25,7.30,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.45,1.45,7.50,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,5.00,11.15
మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,1.55,8.10,11.00
సుధా - శాలిబండ 12.00,2.50,8.15
10.40,1.30,7.35,11.05
10.15,1.50,4.45,7.40,10.35
10.45,4.35,7.30,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.35,1.40,7.45
ఎంజీబీఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.25,7.30,10.50
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.40,10.45
సినిపొలిస్ - బాలానగర్ 10.25,4.35,10.45
సినిపొలిస్ - చందానగర్ 10.45,4.35,7.30,10.25
1.30,7.30,10.45
10.15,4.30,10.45
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,3.15,5.30,10.55
1.45,7.30,10.30
విజయవంతమైన 2వ వారం
SUMMER FAMILY ENTERTAINER


సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 1100,6.00,900
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,1.45,4.45,7.45,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.00,4.40,7.20,10.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.10,7.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.40,1.40,4.15,7.45,11.15
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.00,7.20
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.35,7.35,11.00
జీవీకే - మదీనగూడ 10.00,1.25,4.30,7.35,11.00
నెక్సస్ సత్య - కవాడిగూడ 10.00,4.00,7.25,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.35,4.10,7.05,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.30,11.00
4.15,10.40
రాధిక - కాప్రా 10.25,1.30,7.25
4.10,10.40
ఎంజీబీఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 1.25,7.15,10.15
1.20,7.30
1.15,7.25
1.10,7.20
1.20,10.30

ఆకు రాల్చే చెట్లతోనే తరచూ మంటలు

- ఎక్కడ మంటలంటుకున్నా శాటిలైట్ ద్వారా వెంటనే సమాచారం
- హుటాహుటిన వెళ్లి ఆర్పేస్తున్న అటవీశాఖ అధికారులు


నర్సాపూర్ రేంజ్ పరిధిలో అంటుకున్న మంటలను ఆర్పేస్తున్న సిబ్బంది(ఫైల్)

నర్సాపూర్, ఏప్రిల్ 13: మెదక్ జిల్లాలో అటవీ ప్రాంతం విస్తరించి ఉన్నది. ఇందులో ఆకురాల్చే చెట్లు ఉండడం వల్ల తరచూ మంటలు అంటుకుంటున్నాయి. అయితే ఆ మంటలు మరింత విస్తరించకుండా జిల్లా అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మెదక్ జిల్లాలో 5,76,27 హెక్టార్ల మేర అంటే 1.44 లక్షల ఎకరాల అటవీ ప్రాంతం విస్తరించి ఉన్నది. జిల్లాలో మెదక్, నర్సాపూర్, రామాయంపేట, కౌడిపల్లి, పెద్దశంకరంపేట, తూప్రాన్ కలిపి ఆరు రేంజ్‌లు, 266 కంపార్టుమెంట్లు, 91 బీట్లు, 26 సెక్షన్లు ఉన్నాయి. జిల్లాలోని అటవీ ప్రాంతంలో వేసవిలో ఆకు రాల్చే చెట్లు ఎక్కువగా ఉండడంతో మంటలు అంటుకుని విలువైన వృక్షాలు కాలిపోతున్నాయి. వన్యప్రాణులు కూడా గాయపడుతున్నాయి. ప్రతీ వేసవిలో అటవీ ప్రాంతాన్ని రక్షించేందుకు అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శాటిలైట్ ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా అటవీ ప్రాంతంలో మంటలంటుకుంటే వెంటనే ఆ సమాచారం రాష్ట్రస్థాయి నుంచి బీట్ అధికారి వరకు అందుతున్నది. వెంటనే మంటలు అంటుకున్న ప్రాంతానికి అటవీ సిబ్బంది, అధికారులు వెళ్లి మంటలను ఆర్పుతున్నారని డీఎఫ్‌వో 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు.

మంటలు రావడానికి కారణాలివే

వేసవిలో భూగర్భజలాలు తగ్గుతుండటంతో జిల్లాలోని అడవిలో ఉన్న చెట్ల ఆకులు రాలుతుంటాయి. ఆకులు పూర్తిగా ఎండిపోయి ఉండటంతో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్న సమయంలో అటవీ ప్రాంతంలో ఉండే రాళ్ల వేడెక్కి ఆకులకు తగలడం వల్ల మంటలు అంటుకుంటాయని డీఎఫ్‌వో రవిప్రసాద్ తెలిపారు. దీంతోపాటు పశువులు, మేకల కాపరులు బీడీలు, సిగరేట్లు తాగి పడేయడం వల్ల మంటలు అంటుకుంటాయన్నారు. అదేవిధంగా అటవీ ప్రాంతం సమీపంలో ఉండే పొలాల్లో పంట కోసిన తర్వాత మంట పెట్టడం కూడా ప్రమాదానికి కారణమని చెప్పారు. అందువల్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని డీఎఫ్‌వో వెల్లడించారు.

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్

నర్సాపూర్, ఏప్రిల్ 13: వేసవిలో అగ్ని ప్రమాదాల వల్ల అపార నష్టం వాటిల్లే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్ తెలిపారు. శనివారం నర్సాపూర్ అటవీ శాఖ రేంజ్ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను డీఎఫ్‌వో, ఎఫ్‌ఆర్‌వో అంబర్‌సింగ్ ఆవిష్కరించి మాట్లాడారు. అగ్ని ప్రమాదాల వల్ల ప్రాణనష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగే అవకాశమున్నందున అగ్ని ప్రమాదాలు సంభవించే చోట ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే అగ్నిమాపక సిబ్బందికి, లేదా 101కి ఫోన్‌చేసి సమాచారమిస్తే వెంటనే వచ్చి మంటలు ఆర్పుతారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి బాలేష్, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలోనే దేశంలో ప్రగతి పరుగులు

- మోదీ ప్రోత్సాహంతోనే తెలంగాణలో వెలుగులు
- బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు


సదాశివపేటలోని గాంధీచౌక్ వద్ద రోడ్‌షోలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు

సదాశివపేట, ఏప్రిల్ 13: మోదీ పాలనలోనే దేశంలో ప్రగతి పరుగులు పెడుతున్నదని, మోదీ ప్రోత్సాహంతోనే తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ వెలుగులు నిండాయని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. శనివారం సదాశివపేట పట్టణంలో రఘునందన్‌రావు బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్ వద్ద రోడ్‌షోలో రఘునందన్‌రావు మాట్లాడారు. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, మౌలిక వసతుల నిర్మాణం, నగదు బదిలీల ద్వారా మోదీ ప్రభుత్వం తెలంగాణకు రూ.10 లక్షల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అయోధ్య రామజన్మభూమిలో భవ్య రామమందిర నిర్మాణంతో 500ఏళ్ల హిందువుల కల సాకారం చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిపించి ఆశీర్వదించాలని రఘునందన్‌రావు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు నెమలికొండ హరీశ్, ఓదెల మాణిక్‌రావు, కోహూరి సంగమేశ్వర్, తోట చంద్రశేఖర్, కోడూరి శ్రీకాంత్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలి

పటాన్‌చెరు, ఏప్రిల్ 13: అవినీతిలో కూరుకుపోయిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులకు ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి ఎం.రఘునందన్‌రావు పిలుపునిచ్చారు. శనివారం బీరంగూడలో కొనసాగిన భారీ రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ ప్రభజనం కొనసాగుతోందన్నారు. అన్నివర్గాల ప్రజలు మోదీ నాయకత్వాన్ని మరో బలపరిచేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు అనేక అగచాట్లకు గురయ్యారన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేసి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి జేబులు నింపుకున్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్ర ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందన్నారు. దొంగలు పోయి గజదొంగలు వచ్చిన చందాన రాష్ట్రాన్ని దోచి సరిహద్దులు దాటిస్తున్నారని చెప్పారు. ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత రూపురేఖలను సమూలంగా మార్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. రోడ్‌షోలో జిల్లా అధ్యక్షురాలు గోదావరిఅంజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, ఆదెళ్లి రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

- టీఎస్‌ఎంసీ మెంబర్ డా.ఆనంద్


డా.ఆనంద్

సంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 13: ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు నిబంధనలు పాటించాలని లేకపోతే చర్యలు తప్పవని తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ మెంబర్(టీఎస్ఎంసీ), యూరాలజిస్టు డా.ఎస్.ఆనంద్ హెచ్చరించారు. శనివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ జిల్లాలో కొందరు డాక్టర్లు ఎలాంటి అర్హతలు లేకున్నా.. వాళ్ల పరిధి దాటి మెడికల్ సిస్టంను చేతుల్లో తీసుకుని చికిత్స చేస్తున్నారని, ఇది నిబంధనలకు విరుద్ధమన్నారు. రెఫరల్ అమౌంట్ కోసం కొందరు డాక్టర్లు కార్పొరేట్ ఆస్పత్రులకు రెఫర్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అంబులెన్స్ డ్రైవర్లు కూడా రెఫరల్ అమౌంట్ కోసం ప్రభుత్వ ఆస్పత్రుల నుంచి కార్పొరేట్ ఆస్పత్రులకు కేసులను తీసుకెళ్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, అన్‌క్వాలిఫైడ్ కలిగిన వారు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు పెట్టి మాడ్రన్ మెడిసిన్ నిర్దేశించినా చట్టరీత్యా నేరమని చెప్పారు. ఇందుకు సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా కూడా విధించవచ్చన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు నిబంధనలు పాటించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ టీఎస్ఎంసీ తరఫున త్వరలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా కలెక్టర్, ఎస్పీ, డీఎంహెచ్‌వోలను కలవనున్నట్లు డా.ఆనంద్ తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

కుకునూరుపల్లి, ఏప్రిల్ 13: అప్పులు తెచ్చి సాగు చేయగా పంటల దిగుబడి రాకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన పాల రమేష్‌గౌడ్(30) వ్యవసాయం, కొత్త ఇంటి నిర్మాణం కోసం బ్యాంకులోను, తెలిసిన వారి దగ్గర అప్పులు చేశాడు. అయితే పంటలు సరిగ్గా పండకపోవడం, రోజూవారి కూలికి వెళ్తున్నా అప్పులు తీరే మార్గం కనిపించకపోవడంతో జీవితంపై విరక్తితో గత ఆదివారం పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు.. గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి చనిపోయాడు.

పోలీసుల తనిఖీల్లో రూ.7.15 లక్షలు పట్టివేత

పెద్దశంకరంపేట/మనోహరాబాద్, ఏప్రిల్ 13: పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి వద్ద 161వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, పేట ఎస్ శంకర్ శనివారం వాహనాల తనిఖీ చేస్తున్నారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర, నాందేడ్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న పులిచెర్ల వీరయ్య వాహనంలో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.4.50 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని కాళ్లకల్ చెక్‌పోస్టు వద్ద రూ.2.65 లక్షలను పోలీసులు శనివారం పట్టుకున్నారు. హైదరాబాద్ నుంచి తూప్రాన్ వైపు వెళ్తున్న బాషానబ్ జానా వద్ద రూ.65 వేలు, హరినాథ్‌చారి వద్ద రూ.లక్ష, సాగర్ సూర్యవంశీ వద్ద రూ.లక్ష, మొత్తం రూ.2.65 లక్షలను స్వాధీనం చేసుకుని సిద్దిపేట డీటీవో ఆఫీస్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

భార్య కాపురానికి రావడం లేదని.. హైటెన్షన్ విద్యుత్ స్తంభం ఎక్కిన యువకుడు

మెదక్ అర్బన్, ఏప్రిల్ 13: పుట్టింటికి వెళ్లిన భార్య కాపురానికి రావడం లేదని ఓ యువకుడు 33/11 కేవీ హైటెన్షన్ విద్యుత్ స్తంభం ఎక్కాడు. ఈ ఘటన మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్ సమీపంలో చోటు చేసుకున్నది. కొల్చారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లితండాకు చెందిన దేవీసింగ్ కొన్నాళ్లుగా కుటుంబ సమస్యలు ఎదుర్కొంటున్నాడు గతంలో భార్య పుట్టింటికి వెళ్లి రాలేదు. దేవీసింగ్ తన సమస్యను విన్నవించుకోవడానికి శనివారం మెదక్ రూరల్ సీఐ కార్యాలయానికి వచ్చాడు. మళ్లీ తనకు న్యాయం జరగదనే మనస్తాపంతో పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న 33/11 కేవీ హైటెన్షన్ విద్యుత్ స్తంభం ఎక్కి కూర్చునే క్రమంలో షాక్ తగిలి కాలుకు గాయమైంది. విషయం తెలుసుకున్న సీఐ కేశవులు ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను వారంలోగా పరిష్కరిస్తానంటూ నచ్చజెప్పడంతో దేవీసింగ్ కిందకు దిగాడు.

ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలి

- రాష్ట్ర ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్ లంక రమాదేవి


మాట్లాడుతున్న రమాదేవి

కొండపాక, ఏప్రిల్ 13 : ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలని రాష్ట్ర ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్ లంక రమాదేవి అన్నారు. శనివారం కొండపాకలో ఉన్న సత్యసాయి ప్రశాంతి నికేతనం మహిళా జూనియర్ కళాశాలను ఆమె సందర్శించారు. కళాశాలను కలియ తిరుగుతూ త్వరలో ప్రారంభంకాబోతున్న యూనివర్సిటీ బిల్డింగ్‌ను పరిశీలించిన అనంతరం విద్యార్థినులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ అభివృద్ధి జరుగుతుందన్నారు. సద్గురు మధుసూదనా సాయివారి నిర్వహణలో తెలంగాణలో మహిళల జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం, వారికి ఉచితంగా చదువుతోపాటు, వసతి ఏర్పాటు చేయడం, ఆర్థికంగా వారు నిలదొక్కుకునే విధంగా చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. జూనియర్ కళాశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు కళాశాల ఎదిగేందుకు సద్గురు మధుసూదనా సాయి ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుతం అంతరించిపోతున్న సనాతన సంప్రదాయాలను, విలువలతో కూడిన విద్యను ఈ కళాశాలలో అందించడం గొప్ప విషయమన్నారు. సద్గురు మధుసూదనా సాయి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలో 28 క్యాంపస్‌లు ఏర్పాటు చేసి, 6000 మంది విద్యార్థులకు ఉచితంగా విద్యనందించడమే కాకుండా, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత మెడికల్ కళాశాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్‌పర్సన్ పూర్ణిమశంకర్, డైరెక్టర్ రమాదేవిని సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ చైర్‌పర్సన్లు రేష్మ, జయశ్రీ, మానస, ఇంటర్న్స్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ లోక్‌సభ పోరులో జై భారత్ నేషనల్ పార్టీ

- అవినీతి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం
- ఆ పార్టీ నేత శోభన్‌బాబు

మెదక్ అర్బన్, ఏప్రిల్ 13: మెదక్ లోకసభ స్థానంలో జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ నాయకుడు శోభన్‌బాబు తెలిపారు. శనివారం స్థానిక టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ నేతృత్వంలో జై భారత్ నేషనల్ పార్టీ తెలంగాణలోని మూడు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించిందన్నారు. పార్టీ అధినేత నిర్ణయం మేరకు మెదక్ ఎంపీ స్థానం నుంచి తాను బరిలో దిగుతున్నట్లు తెలిపారు. అవినీతిరహిత, ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే పార్టీ లక్ష్యమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు యువతను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని మండిపడ్డారు. ఏ ఒక్క పార్టీ యువత భవిష్యత్ కోసం ఆలోచించడం లేదని దుయ్యబట్టారు. ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే.. ప్రతి మండలానికి ఒక గ్లోబల్ స్టాండర్డ్ లైబ్రరీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయిస్తానని ఆయన వెల్లడించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో బూత్‌స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు పార్టీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సాయి, వీరబాబు పాల్గొన్నారు.

దాబాపై పోలీసుల దాడి

సిద్దిపేటరూరల్, ఏప్రిల్ 13: ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం అక్రమంగా విక్రయిస్తున్న సిద్దిపేట రూరల్ మండల పరిధి రాంచంద్రనగర్ సమీపంలోని దాబాపై సిద్దిపేట రూరల్ పోలీసులు శనివారం రాత్రి దాడిచేశారు. దాబా నిర్వాహకులు మల్లగౌడ్‌తో పాటు మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. మద్యం ప్రియులకు నోటీసులు జారీచేసి వదిలిపెట్టగా, దాబా నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అపూర్వరెడ్డి తెలిపారు.

కాయ్ రాజా.. కాయ్..


ఇటీవల చుంచనకోట శివారులో పేకాట స్థావరంలో పట్టుబడిన కాయిన్స్, నగదు

- చేర్యాలలో పేకాట జోరు
- టాస్క్‌ఫోర్స్ పోలీసులకే చిక్కుతున్న వైనం

చేర్యాల, ఏప్రిల్ 13: చేర్యాల ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా పేకాట జోరుగా కొనసాగుతున్నది. సరదాగా మొదలై ఆ తరువాత బానిసలుగా మార్చుతూ ఎంతోమంది జేబులను గుల్లచేస్తున్నది. మారుమూల పల్లెల్లో సైతం రోజురోజుకూ పేకాట విషసంస్కృతి విస్తరిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. దీంతో పేకాట రాయుళ్లు తమ ఆటకు ఇబ్బందుల్లేని, కుటుంబసభ్యులు, పోలీసులకు అనుమానం రాని రహస్య ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. పలువురి వ్యవసాయ క్షేత్రాలు, ఇళ్లు, క్లినిక్‌లు, దుకాణాలు స్థావరాలుగా మారుతున్నాయి. వేలాది రూపాయలు పెట్టి ఆట కొనసాగిస్తుండటంతో మూడు రమ్మీలు.. ఆరు ముక్కలాట అన్న చందంగా సాగుతున్నది. గతంలో స్థానికులే పేకాట ఆడగా, ప్రస్తుతం హైదరాబాద్ తదితర పట్టణ ప్రాంతాలకు చెందిన పేకాట రాయుళ్లకు స్థావరం ఏర్పరచి ఆటాడిస్తున్నారు. అందుకు నిర్వాహకులు స్థల యజమానికి ఊహించిన దానికి మించి డబ్బులు ఇస్తుండటంతో సకల ఏర్పాట్లు చేస్తున్నారు.

పోలీసుల నిఘా కరువు

పోలీసులు పటిష్ఠ నిఘా పెట్టకపోవడంతో కొంతకాలంగా టాస్క్‌ఫోర్స్ పోలీసుల చేతికి చిక్కుతుండటం, ఇందుకు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల్లో చోటుచేసుకున్న ఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కొన్నాళ్ల క్రితం కొమురవెల్లి మండలం గౌరాయపల్లి శివారులో భారీగా పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. కొద్దిరోజుల క్రితం చేర్యాల పట్టణ శివారు కడవేరుగు శివారులో పలువురు బడా వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడినా గోప్యంగా ఉంచారు. ఇటీవల చేర్యాల మండలం చుంచనకోట గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావి వద్ద హైదరాబాద్‌కు చెందిన పలువురికి స్థావరం ఏర్పరచడంతో రాత్రివేళ పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. మరికొందరు పరారయ్యారు. వారి నుంచి కొంతమేర నగదు, కాయిన్స్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే చేర్యాల పట్టణం కేపీఆర్ కాలనీలోని ఓ క్లినిక్‌లోనూ పలువురిని పట్టుకున్నారు. తాజాగా చేర్యాల-మద్దూరు మండలాల శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రం శివారులో పలువురు పట్టుబడ్డారు. పటిష్ఠ నిఘాతో కొద్దిరోజులుగా ఎక్కడో ఓచోట పేకాట రాయుళ్లు పట్టుబడుతూనే ఉండటం, స్థానికంగా జరుగుతున్న పేకాట దందాకు నిదర్శనంగా నిలుస్తున్నది. పేకాట మరింత విస్తరించకుండా పోలీసులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సలాఖ్‌పూర్‌లో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

- 6 ఫోన్లు, రూ.70 వేల నగదు స్వాధీనం ● ఆరుగురిపై కేసు


పోలీసులు స్వాధీనం చేసుకున్న పేకలు, సెల్‌ఫోన్స్, నగదు

మద్దూరు, ఏప్రిల్ 13: మద్దూరు మండలం సలాఖ్‌పూర్‌లో పేకాట స్థావరంపై సిద్దిపేట జిల్లా టాస్క్‌ఫోర్స్, మద్దూరు పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి ఆరు ఫోన్లు, రూ.70 వేల నగదును స్వాధీనం చేసుకుని, ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐ షేక్ యూనస్ అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం.. సలాఖ్‌పూర్ గ్రామ శివారులోని పశువుల కొట్టంలో శుక్రవారం రాత్రి కొంతమంది పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో కానీ, ఇళ్లలో కానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు.

భక్తులతో కిక్కిరిసిన నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రం

వర్గల్, ఏప్రిల్ 13 : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మండలంలోని నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు ఆలయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ మండపంలో ఆలయ అర్చకులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ



నాచగిరి క్షేత్రంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం చేస్తున్న భక్తులు

విద్యాధరి క్షేత్రంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్

వర్గల్, ఏప్రిల్ 13: వర్గల్ విద్యాధరి క్షేత్రాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు దర్శించుకున్నారు. ముందుగా విద్యాధరి క్షేత్రంలో శ్రీ విద్యా సరస్వతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రానికి వచ్చిన ఆయనను ఆలయ నిర్వాహకులు సన్మానించి తీర్థ ప్రసాదాలతో పాటు అమ్మవారి శేష వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట వర్గల్ బీసీ హాస్టల్ వార్డన్ మల్లయ్య ఉన్నారు.

గ్రామదేవతలకు హరీశ్ పూజలు

సిద్దిపేటరూరల్, ఏప్రిల్ 13: గ్రామదేవతల ఆశీర్వాదంతోనే సంపూర్ణ ఫలితాలు ఆశిస్తామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలంలోని ఇర్కోడ్‌లో పోచమ్మ ఆలయంలో, చింతమడక గ్రామాలలో పెద్దమ్మ బోనాల ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ మా రెడ్డి రవీందర్‌రెడ్డి, బాల కిషన్‌రావు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



విద్యాధరి క్షేత్రాన్ని దర్శించుకున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణమోహన్‌రావు

తిమ్మాయిపల్లి, బాషాయ్‌గూడెంలో..

నంగునూరు, ఏప్రిల్ 13: మండలంలోని తిమ్మాయిపల్లిలో మహంకాళమ్మ, బాషాయ్‌గూడెంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో శనివారం ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. అమ్మవార్ల దయతో అందరూ చల్లగా ఉండాలని, మనం చేసే ప్రతి పనిలో మంచి జరగాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. హరీశ్‌రావును ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంగౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు దుబ్బల మల్లయ్య, రాగుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇర్కోడ్ గ్రామంలో పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న హరీశ్‌రావు, రవీందర్‌రెడ్డి

భద్రాచలానికి గోటి తలంబ్రాలు

గజ్వేల్‌టౌన్, ఏప్రిల్ 13: భద్రాచలంలో జరిగే సీతారాముల కల్యాణానికి గజ్వేల్ నుంచి శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు గోటి తలంబ్రాలను శనివారం అద్దాల మందిరం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి భద్రాచల దేవస్థానానికి తీసుకెళ్లారు. తయారీ ప్రక్రియలో లక్షల మంది భక్తులు భాగస్వాములయ్యారు.

బైక్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

మిరుదొడ్డి, ఏప్రిల్ 13: బైక్‌పై నుంచి కిందపడి వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన మిరుదొడ్డి గ్రామ శివారులో శనివారం చోటుచేసుకున్నది. స్థానిక ఎస్ఐ పరుశరాములు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అల్వాల్ గ్రామానికి చెందిన ఎండీ నసీరోద్దీన్ గ్రామం నుంచి మిరుదొడ్డికి బైక్‌పై వెళ్తున్నాడు. మిరుదొడ్డి గ్రామశివారులో అదుపుతప్పి బైక్‌పై నుంచి పడిపోవడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ

బెజ్జంకి, ఏప్రిల్ 13: ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని తోటపల్లి గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం జూగుండ్ల గ్రామానికి చెందిన ధర్మేందర్, సంపత్, సంపత్ అనే యువకులు ద్విచక్ర వాహనంపై సిద్దిపేట నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్నారు. వారి వాహనాన్ని తోటపల్లి శివారులో లారీ వెనుక నుంచి ఢీ కొట్టింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్



నిందితున్ని చూపిస్తున్న ఎస్ఐ అపూర్వరెడి

సిద్దిపేటరూరల్, ఏప్రిల్ 13: సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘురుకుల గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఖాజా మియా అనే వ్యక్తిని సిద్దిపేట రూరల్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా జనవరిలో అదే గ్రామంలోని బోరు మెకానిక్ దుకాణంలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని నుంచి రూ.1500 స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పెద్దమ్మ ఆలయ ఉత్సవాల్లో శ్రీనివాస్‌రెడ్డి

రాయపోల్, ఏప్రిల్ 13: రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలోని పెద్దమ్మ ఆలయ జరుగుతున్న ప్రథమ వార్షికోత్సవంలో కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో చెరుకు విజయలక్ష్మి, మామిడి మోహన్‌రెడ్డి, కనకయ్య, తప్పెట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ చేర్యాల పట్టణ కమిటీ కార్యవర్గ ఎన్నిక

చేర్యాల, ఏప్రిల్ 13: బీజేపీ చేర్యాల పట్టణ కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం అధ్యక్షుడు మన్నె సత్యవర్ధన్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కొట్టె చంద్రమౌళి, బిట్ల వెంకటేశం, పంగ సిద్దిలింగం, ప్రధాన కార్యదర్శులుగా పల్లపు బాబు, బింగి శ్రీనివాస్, ఎస్‌డి.షాదుల్లా, కార్యదర్శులుగా గుడ్ల అంజయ్య, వలిమె బాపురావు, బల్ల కిరణ్, కోశాధికారిగా కల్వకుంట్ల మనీశ్, యువమోర్చ అధ్యక్షుడిగా ఎలుగల వినయ్, ఓబీసీ మోర్చ అధ్యక్షుడిగా తుప్పతి రమేశ్, ఎస్సీ మోర్చ అధ్యక్షుడిగా గణేశ్, కిసాన్ మోర్చ అధ్యక్షుడిగా పంతులు సుధాకర్ ఎన్నికయ్యారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసమే సీపీఐ పోరాటం

చేర్యాల, ఏప్రిల్ 3: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ అలుపెరగని పోరాటం చేస్తున్నదని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గసభ్యుడు అందె అశోక్ అన్నారు. మద్దూరు, కొమురవెల్లి మండలాలకు చెందిన పలువురు శనివారం సీపీఐలో చేరారు. ఈసందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఈరు భూమయ్య, యాదగిరి, భాస్కర్ రెడ్డి, బాబు, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ కొనుగోళ్లను నిలిపి వేయాలి

● కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 13: హుస్నాబాద్ పట్టణంలో వ్యాపారులు బహిరంగ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన రూ. 2205 ధర చెల్లించకుండా తాలు, సంచి పేరుతో మూడు కిలోలు కటింగ్ చేస్తూ, రూ. 1700 నుంచి రూ. 1800 ధరకే కొనుగోలు చేస్తున్నారన్నారు. బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నా మార్కెట్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

హామీలను అమలు చేయాలని దీక్ష

హుస్నాబాద్, ఏప్రిల్ 13 : ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, నేడు హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో దీక్ష చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాంచక్రవర్తి తెలిపారు. ఈ విషయమై శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు కూడా లేదన్నారు. ఈ దీక్షకు నియోజకవర్గంలోని బీజేపీ కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు.

కాంగ్రెస్ కొండపాక వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకం

కొండపాక, ఏప్రిల్ 13: కాంగ్రెస్ కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కే. వెంకటేష్‌ను నియమిస్తూ, పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి శనివారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, సిద్దిపేట కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, మండల, యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ బట్ట పరశురాములు. ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కొమ్ము మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చిన్నకోడూరు, ఏప్రిల్ 13: మృతి చెందిన మిత్రుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసి బాల్యమిత్రుడు బాసటగా నిలిచాడు. మండలంలోని పెద్దకోడూరు గ్రామానికి చెందిన సుల్తాన్ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామానికి చెందిన అతని బాల్యమిత్రుడు వర్కోలు రంగరాజం తన నెల జీతం రూ. 20 వేలు మృతి చెందిన మిత్రుడి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశాడు. అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచ్ సామల సునీతామధు మృతుడి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 13: మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జగదేవ్‌పూర్, మర్కుక్ మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డిలు తెలిపారు. జగదేవ్‌పూర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగే సమావేశానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు

వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

గజ్వేల్, ఏప్రిల్ 13: గజ్వేల్ పట్టణంలో వైశ్య భవనం వద్ద నూతనంగా నిర్మిస్తున్న వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నిర్మాణానికి జగదేవ్‌పూర్ మండలం ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ రూ.1,18,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన రావికంటి చంద్రశేఖర్‌ను అభినందించారు. వారితో చాట్లపల్లి తాజా మాజీ సర్పంచ్ నరేష్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఆత్తెల్లి లక్ష్మయ్య, మరుమాముల ఓంకారం, కైలాస ప్రభాకర్, ఎస్‌సీ సంతోష్, కొత్త గోవర్ధన్, దొంతుల సత్యనారాయణ, అత్తెల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

అమలు కాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి..



మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

హుస్నాబాద్‌రూరల్, ఏప్రిల్ 13: అమలు కానీ హామీలు ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుంటే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమయ్యారని బీఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లోని ఓ గార్డెన్‌లో జరిగిన బీఆర్ఎస్‌వీ విద్యార్థి, యువజన చైతన్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 14 ఏళ్లు నిర్విరామంగా కొట్లాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్లలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో కరెంటు కోతలు మొదలయ్యాయన్నారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత కరీంనగర్‌లో ట్రిబుల్ ఐటీ మంజూరు చేయించి, 50 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోకపోవడంతో ఇక్కడి ట్రిబుల్ ఐటీని కేంద్రం ఇతర రాష్ట్రాలకు తరలించిందని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్‌కు కాలం చెల్లిందని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్‌వీ యువజన నాయకుడు గెల్లు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, రాజకీయ విశ్లేషకులు వి. ప్రకాశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీహరి, దరువు ఎల్లన్న, రాకేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, విద్యార్థి, యువజన నాయకులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలే సమస్యల పరిష్కారానికి మార్గం

● టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ వలీఅహ్మద్

గజ్వేల్/చేర్యాల ఏప్రిల్ 13: ఐక్య ఉద్యమాలే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మార్గమని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ వలీఅహ్మద్ అన్నారు. గజ్వేల్ పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వి.సత్యనారాయణ, సి.చంద్రారెడ్డిలు మాట్లాడుతూ.. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ నిరంతరం ముందుండి పోరాడుతుందన్నారు. వారివెంట యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎస్.సుధాకర్, వెంకట్‌కిరణ్, వివిధ మండలాల సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌పాషా,



గజ్వేల్‌లో టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



చేర్యాలలో టీఎస్ యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మండలాధ్యక్షుడు రాజిరెడ్డి

సత్రియ, కృష్ణ, వెంకటేశం, రామచంద్రం, సునీల్ ఉన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం చేర్యాలలో ఆ యూనియన్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా స్థానిక అంగడిబజారు చౌరస్తాలో యూనియన్ చేర్యాల మండలాధ్యక్షుడు రాజిరెడ్డి టీఎస్‌యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం, సామాజిక అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో పాటుపడుతూ తమ యూనియన్ అగ్రగామిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మేర్గోజు మల్లేశం, పిల్లి రాజు, చింతల కనకయ్య రజిత పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలి

● సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ

సిద్దిపేట క్రైం, ఏప్రిల్ 13: వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ సూచించారు. శనివారం ఆయన సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద స్పెషల్ డ్రైవ్ చేపట్టి నెంబర్ ప్లేటు లేని వాహనదారులకు, నెంబర్ ప్లేట్ సరిగా లేని వాహనదారులకు, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తున్నవారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 52 కేసులు నమోదు చేసి నెంబర్ ప్లేట్ లేని 8 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు రవాణా శాఖ ఉత్తర్వుల మేరకు నెంబర్ ప్లేట్‌ను వాహనాలకు బిగించుకోవాలన్నారు. తరచుగా నెంబరు ప్లేట్ లేని వాహనాల చోదకులు వేగంగా నడుపుతూ, తోటి వాహదారులను, పాదాచారులను, భయభ్రాంతులకు గురిచేస్తున్నందున నంబరు ప్లేట్లులేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. ద్విచక్రవాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. త్రిబుల్ డ్రైవింగ్ చేయవద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్‌ను ఎప్పుడూ తమ వద్దనే ఉండుకోవాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాలపై కొంతమంది నేరస్తులు వచ్చి దొంగతనలకు, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. స్పెషల్ డ్రైవ్‌లు తరచూ నిర్వహిస్తామని తెలిపారు. ట్రాఫిక్ ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

మాజీ ఎమ్మెల్సీ నాగపురి విమర్శలు అర్థరహితం

● బీజేపీ జిల్లా కార్యదర్శి కూరెల్ల రాజు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా కార్యదర్శి

మద్దూరు, ఏప్రిల్ 13: భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం చేసిన వాఖ్యలు పూర్తిగా అసత్యమైనవని బీజేపీ జిల్లా కార్యదర్శి కూరెల్ల రాజు అన్నారు. శనివారం మద్దూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణితో కలిసి మాట్లాడారు. జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల 12న నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం కులసంఘాలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ఉన్న బూర నర్సయ్యగౌడ్‌పై చేసిన అనుచిత వాఖ్యలు సరికాదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్‌గౌడ్, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ, మండల మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, సీనియర్ నాయకులు రాపాక బుచ్చిరెడ్డి, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు దాసరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల కుటుంబాల ఉసురు తగులుతుంది

● డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్

చిన్నకోడూరు, ఏప్రిల్ 13: ఎన్నికల కోడ్ ఉల్లఘించి ఇటీవల సిద్దిపేట పట్టణంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించి, 106 మంది ఉద్యోగుల సస్పెన్షన్‌కు కారణమైన బీఆర్ఎస్ నాయకులకు ఉద్యోగుల కుటుంబాల ఉసురు తగులుతుందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ పేర్కొన్నారు. శనివారం చిన్నకోడూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఉద్యోగులతో సమావేశం ఎలా నిర్వహిస్తారని బీఆర్ఎస్ నాయకులపై ఆయన మండిపడ్డారు. వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు భారీ మెజార్టీతో గెలుస్తాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మీసం మహేందర్ యాదవ్, పర్శరాం, గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

'రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు'

అక్కన్నపేట, ఏప్రిల్ 13: ఆరు కాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ఐకేపీ డీపీఎం విద్యాసాగర్ అన్నారు. శనివారం అక్కన్నపేట మండలంలోని అంతకపేట, గొల్లకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, సీసీలు గొర్ల తిరుపతియాదవ్, బిక్షపతి, వీవోఏలు స్వరూప, మంగాదేవి, అంజలి, రాధిక, అనూజ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని కలిసిన ముదిరాజ్‌లు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 13: సిద్దిపేటకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధును శనివారం కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు బైరి రాములు, బైరి యాదగిరి, లింగం, శంకర్ తదితరులు మాట్లాడుతూ ముదిరాజులకు రాజకీయపరమైన అవకాశం వచ్చినప్పుడు వినియోగించుకోవాలని ముదిరాజులంతా ఏకతాటి పైకి వచ్చి నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

ఉపాధ్యాయుడికి జాతీయ పురస్కారం



బిగుల్ల బాబు

బెజ్జంకి, ఏప్రిల్ 13: మండలంలోని కల్లెపల్లి గ్రామానికి చెందిన హిందీ ఉపాధ్యాయుడు బిగుల్ల బాబు డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నాడు. దళిత సాహిత్య అభివృద్ధికి పాటుపడినందుకు 2023-24 సంవత్సరానికి గాను ఆయనకు ఢిల్లీలోని భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రతి సంవత్సరం దళిత సాహిత్యంలో విశేష కృషి చేసిన దళిత రచయితలకు భారతీయ దళిత్ అకాడమీ అవార్డులను ప్రదానం చేస్తుంది.

'బాలికలకు కరాటే శిక్షణ అవసరం'

దూళిమిట్ట, ఏప్రిల్ 13: బాలికలకు కరాటే శిక్షణ ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆత్మరక్షణ విద్య కార్యక్రమంలో భాగంగా కరాటే శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినిలకు మెడల్స్ ప్రశంసాపత్రాలు అందజేశారు.



ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థినిలు

అనుమతి లేకుండా ఫైనాన్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు

● దుబ్బాక సీఐ శ్రీనివాస్

దుబ్బాక/మిరుదొడ్డి,ఏప్రిల్ 13: అనుమతి లేకుండా ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించడంతోపాటు అధిక వడ్డీని వసూలు చేసిన వారిపై కఠినచర్యలను తీసుకుంటామని దుబ్బాక సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం దుబ్బాక, మిరుదొడ్డి మండలాల్లో ఎస్ఐలు గంగరాజ్, పరశురాములు ఆధ్వర్యంలో వేరువేరుగా అనుమతి లేనిఫైనాన్స్ వ్యాపారుల ఇళ్లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దుబ్బాకలోని ఓ వ్యక్తి ఇంటిపై, జీరో ఫైనాన్స్ నిర్వహిస్తున్న సంస్థపై దాడి నిర్వహించినట్లు తెలిపారు. ఆ సంస్థలో 80వేల 420 నగదుతో పాటు, యాభైప్రామిసరీ నోట్లు, వంద ఖాళీ ప్రామిసరీ నోట్లు, 12 డైరీలు. నాలుగు రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. లైసెన్స్ లేకుండా ఫైనాన్స్ వ్యాపారం చేయరాదన్నారు. అలాగే మిరుదొడ్డిలోని పలు ఫైనాన్స్‌ల్లో కార్యలయాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని ఒక ఫైనాన్స్‌లో తనిఖీ నిర్వహించి, లక్ష 67వేల నగదు, 75 ప్రామీసరీ నోట్లు, 11 ప్రామిసరీ నోట్ పుస్తకాలు, స్వాధీనం చేసుకున్నారు.

● సిద్దిపేటరూరల్: ప్రభుత్వ అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారి ఇంటిపై సిద్దిపేట రూరల్ పోలీసులు శనివారం దాడి చేశారు. సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్న గుండవెల్లి గ్రామంలో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న చిట్టిమల్ల శేఖర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అపూర్వరెడ్డి తెలిపారు. రూ.13లక్షల నగదుతో పాటు బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. ఆభరణల విలువ మాత్రం తెలియరాలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు చేపడతామని ఆమె వెల్లడించారు.



చిన్న గుండవెల్లిలో పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన బంగారు, వెండి ఆభరణాలు, నగదు

● చేర్యాల: ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని అధిక వడ్డీకి అప్పులు ఇస్తూ, అక్రమ దందా నిర్వహిస్తున్న పలువురిపై పోలీసులు కొరడా ఝుళిపించారు. పలువురిపై అందిన ఫిర్యాదుల మేరకు శనివారం చేర్యాల సర్కిల్ పరిధిలోని చేర్యాల, కొమురవెల్లి, మండలాలలో ఏకకాలంలో దాడులు చేపట్టారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తాకట్టు, వడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్న వ్యాపారులు, రియల్టర్లు, ఉద్యోగులు, చిట్టీల నిర్వహకుల ఇళ్లు, దుకాణాలు, ఆఫీసులలో రాత్రి వరకు సోదాలు కొనసాగించారు. వారి నుంచి పత్రాలు, భారీమొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు. చేర్యాల పట్టణంలో సుమారు 15మంది ఇళ్లు, దుకాణాలలో సోదాలు చేయగా, అరుగురిపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిసింది.



కొమురవెల్లి మండలంలో ఓ ఇంట్లో సోదాలు చేస్తున్న చేర్యాల సీఐ శ్రీనివాస్

● హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్‌లపై శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు. మూడు ఫైనాన్స్‌లపై దాడులు నిర్వహించి ముగ్గురిపై కేసు నమోదు చేసి ప్రామిసరీ నోట్స్‌ను, ఇతర బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

● కొండపాక: అనుమతులు లేకుండా, నిబంధనలను పాటించకుండా పలు గ్రామాల్లో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు మండలంలోని సిరసనగండ్లలో దాడులు నిర్వహించారు.

EDUCATION

★ తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా 10th, ఇంటర్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ, పి.జి., డైరెక్ట్ ఫైనల్ ఇయర్. 100% పాస్ గ్యారంటీ.ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Cell : 8019383310 AJH-002186

★ రెగ్యులర్ & డిస్టెన్స్ : డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. 3 నెలల్లో కోర్స్ పూర్తి. 8866977112, 339 AJH-14270

PLOT FOR SALE

★ GAJWEL TOWN Main road, near SBI, residential plot 161 Sqds, Clear title immdt. Sale PH: 81433 66630/ 99895 54915 AJH-002351

WANTED

★SOUS CHEF for Newly Opening Multi - Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual: Degree, Resume: m3344b@gmail.com AJB-182035

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి